ప్రజాజ్యోతి

వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

బుధవారం 07-05-2025 పేజీలు : 5

### ఆటోఫల్టీ ఘటనలో చికిత్స

# పొందుతున్న వ్యక్తి మృతి

**బయ్యారం,, మే 6. ప్రజాజ్యోతి**
ఒడ్డుగూడెం గ్రామం చెందిన తాటి ముత్తయ్య మరి కొంతమంది కలిసి ఆటోలో బొడ్రాయి ప్రతిష్ట కొరకు మేక ను కొనడం కోసం మహబూబాబాద్ వెళుతుండగా బయ్యారం మండలంలోని కొత్తపేట గ్రామ సమీపంలో ఆటో పల్టీ కొట్టడంతో తాటి ముత్తయ్యకు, ఇద్దరు ముగ్గురు వ్యక్తులకు బలంగా దెబ్బలు తగలగా తాటి ముత్తయ్య ను ఖమ్మం మమత హాస్పిటల్ చికిత్స నిమిత్తం తీసుకెళ్లారు. చికిత్స పొందుతూ మంగళవారం నాడు చనిపోయాడని మృతుని భార్య తాటి అంజమ్మ తెలిపారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు ఆటో డ్రైవర్ చుంచు సురేష్ పై బయ్యారం ఎస్ఐ కే.తిరుపతి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు కొనసాగిస్తున్నారు. మృతుడికి ముగ్గురు కుమార్తెలు ఉన్నారు.



### కాళేశ్వరం సరస్వతీ పుష్కరాలకు

# పటిష్ఠ ఏర్పాట్లు చేయండి

- లక్షలాదిగా వచ్చే భక్తులకు సకల ఏర్పాట్లు చేయాలి
- రవాణా, పారిశుద్ధ్యం, భద్రతా, వైద్యం, ప్రచార చర్యలు పక్కాగా ఉండాలి
- గతంలో సమ్మక్క - సారక్క ఇతర దైవ కార్యాల అనుభవాలతో ఏర్పాట్లు చేయాలి
- అధికార యంత్రాంగానికి రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ, శ్రీధర్ బాబు ఆదేశం

**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మే 6 (ప్రజా జ్యోతి):**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం త్రివేణి సంగమం వద్ద ప్రవహించే అంతర్వాహిని సరస్వతీ నదీ పుష్కరాలకు పటిష్ఠ ఏర్పాట్లు చేయాలని జిల్లా యంత్రాంగానికి రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ఐటీ, పరిశ్రమలు, చేనేత శాఖ శాఖల మంత్రి శ్రీధర్ బాబు ఆదేశించారు. మంగళవారం మంత్రి సురేఖ ఆధ్వర్యంలో కాళేశ్వరం సరస్వతీ పుష్కరాలపై డా బిఆర్ అంబేద్కర్ సచివాలయంలో దేవాదాయశాఖ మంత్రి కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. అత్యంత పవిత్రమైన ఈ త్రివేణి సంగమ పుష్కరాల కు మన రాష్ట్రం నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి లక్షలాది భక్తులు వస్తారని తెలిపారు. మే 14న రాత్రి 10.35 గంటలకు బృహస్పతి మిథున రాశిలోకి ప్రవేశించే సమయంలో పుష్కరకాలం ప్రారంభమవుతాయని, అప్పటికే ఏర్పాట్లన్నీ పూర్తి కావాలని స్పష్టం చేశారు. మరుసటి రోజు సూర్యోదయం నుంచి భక్తులు పుష్కర పుణ్యస్నానాలు ఆచరిస్తారని తెలిపారు.

మిగతా 2లో...



# బెల్ బ్రాండ్ ఇండస్ట్రీపై ఫుడ్ సేఫ్టీ అధికారుల దాడులు



**వరంగల్ సిటీ, మే 06 (ప్రజాజ్యోతి):**
వరంగల్ నగరం గొర్రెకుంట ప్రాంతంలోని బెల్ బ్రాండ్ ఇండస్ట్రీ స్వీట్స్ మరియు కారా మిక్చర్ తయారీ కేంద్రంపై తెలంగాణ రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ టాస్కోర్స్ బృందం మంగళవారం ఆకస్మిక దాడులు చేపట్టారు. తెలంగాణ రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ ఆదేశాల ప్రకారం తెలంగాణ రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ టీం హెడ్, జోనల్ అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ వి జ్యోతిర్మయి ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ ఫుడ్ ఇన్స్పెక్టర్స్ రోహిత్ రెడ్డి, స్వాతి, శ్రీషికలతో కూడిన బృందం గొర్రెకుంటలోని శ్రీ భవాని స్వీట్స్ మరియు కారా తయారీ కేంద్రం (బెల్ బ్రాండ్) లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.

మిగతా 3లో...

### ములుగు జడ్పీ కార్యాలయంలో

# ఏసీబీ దాడులు

- రూ.25 వేలు లంచంతో చిక్కిన సూపరింటెండెంట్
- భాగం పంచుకున్న మరో ఉద్యోగినిపై కేసు నమోదు




3 లో..

## పదోన్నతి పొందిన ఎలుగు రవికుమార్ కు ఘన సన్మానం

వరంగల్ సిటీ, మే 06 (ప్రజాజ్యోతి):నగరంలోని శంభునిపేట విశ్వనాథ కాలనీలో నివాసం ఉంటున్న ఎలుగు రవికుమార్ విద్యాశాఖలో పనిచేస్తున్నారు. ప్రస్తుతం హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ గా ఆత్మకూరులో పనిచేస్తున్నారు. ఇటీవల అసిస్టెంట్ బిసి డెవలప్మెంట్ ఆఫీసర్(ఏబిసిడిఓ)గా గెజిటెడ్ ఆఫీసర్ హోదాతో పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా శంభునిపేట కాలనీల అధ్యక్షుడు కర్నే రవీందర్ ఆధ్వర్యంలో తన నివాసంలో రవికుమార్ కు పూల బొకే ఇచ్చి శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కత్తి సాంబయ్య, చలమల సత్యనారాయణ, కర్నే వాసుదేవ్, వలపదాస్ కృష్ణ, జక్కం దామోదర్, కంది శ్రీధర్ రెడ్డి, సంజీవ్ మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.



## కోటగుళ్లను సందర్శించిన పురావస్తు శాఖ సూపరింటెండెంట్ నిఖిల్ దాస్



గణపురం ప్రజాజ్యోతి మే 06: కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ ను మంగళవారంపురావస్తు శాఖ సూపరింటెండెంట్ నిఖిల్ దాస్ సందర్శించారు. త్వరలో ఆలయాన్ని అభివృద్ధి చేయనున్న తరుణంలో అధికారుల బృందం సందర్శించి ఆలయ పరిసరాలను పరిశీలించారు. గర్భాలయం ప్రదక్షిణ పదం, కాటేశ్వరాలయం నాట్యమండపాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన శిలా శాసనం శివ ద్వారపాలక విగ్రహాలను పరిశీలించి ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఆర్కియాలజిస్ట్ అసిస్టెంట్ రోహిణి సీనియర్ కన్జర్వేటర్ మల్లేశం ఉన్నారు.

## ఎల్లమ్మ తల్లి అనుగ్రహంతో వర్షాలు పడాలి - ఎమ్మెల్యే యశస్విని



కొడకండ్ల రూరల్, మే 8 (ప్రజాజ్యోతి): మండలంలోని సిఎం తండా గ్రామంలో నిర్వహించిన శ్రీ ఎల్లమ్మ మరియు దుర్గమ్మ తల్లి పండుగకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురేష్ నాయక్ ఆహ్వాన మేరకు మంగళవారం ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. పండగ సందర్భంగా స్థానికులు పెద్ద సంఖ్యలో హాజరై భక్తిశ్రద్ధలతో తల్లులకు పూజలు చేశారు. ఈ సందర్భంలో ఎమ్మెల్యే తల్లుల దివ్య దర్శనం తీసుకొని గ్రామ ప్రజల అభ్యున్నతికి మంచి వర్షాలు కురవాలని, ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని ప్రార్థించారు. ఎల్లమ్మ తల్లి మీద తనకున్న భక్తిని ఈ సందర్భంగా వారు వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## బిజెపి మండల పార్టీ అధ్యక్షులుగా మరొసారి పుప్పాల వేణు కుమార్

రఘునాథపల్లి, మే 6 ( ప్రజాజ్యోతి): రఘునాథపల్లి మండల గూడెం గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ పుప్పాల వేణు కుమార్ బిజెపి రఘునాథపల్లి మండల అధ్యక్షులుగా రెండవ సారి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా తనపై నమ్మకంతో రఘునాథపల్లి మండల అధ్యక్షునిగా రెండో సారి అవకాశం కల్పించిన జనగామ జిల్లా రథ సారథి సౌడ రమేష్ , సహకరించిన రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండె విజయరామారావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉడుగుల



రమేష్ ,మాజీ జిల్లా అధ్యక్షులు దశమంత్ రెడ్డి ,జిల్లా కోర్ కమిటీకి,అసెంబ్లీ కన్వీనర్ అంజి రెడ్డి ,జిల్లా నాయకులకు, మండల నాయకులకు, కార్యకర్తలకు మరియు శ్రేయోభిలాషులకు అందరికి పేరు పేరునా హృదయ పూర్వక ధన్యవాదములు తెలిపారు.

## బస్వారాజుపల్లి లో ఘనంగా ఆంజనేయ స్వామికి చందన పూజ,

గణపురం ప్రజాజ్యోతి మే 06: గణపురం మండలం బస్వరాజు పల్లి లోని ప్రసిద్ధ ఆంజనేయ స్వామి దేవాలయంలో మార్త శ్రీనివాసు ఆధ్వర్యంలో చందన పూజతో స్వామి వారిని ఘనంగా పూజించడం జరిగింది. ఆలయంలో ఆంజనేయ స్వాములకు, భక్తులకు భక్తిశ్రద్ధలతో పవిత్రంగా వండించినటువంటి స్వామి వారి ప్రసాదాన్ని వితరణ చేయడంతోపాటు, 51 మంది మాల ధారణ చేసినటువంటి ఆంజనేయ స్వాములకు అందరికీ భిక్షా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. స్వామి వారి ఆశీస్సులు అందరిపై



ఉండాలని స్వాములందరూ భక్తిశ్రద్ధలతో పూజించారు.

## కాళేశ్వరం సరస్వతీ పుష్కరాలకు పటిష్ట ఏర్పాట్లు చేయండి

**-లక్షలాదిగా వచ్చే భక్తులకు సకల ఏర్పాట్లు చేయాలి**

**-రవాణా, పారిశుద్ధ్యం, భద్రతా, వైద్యం, ప్రచార చర్యలు పక్కాగా ఉండాలి**

**-గతంలో సమ్మక్క - సారక్క ఇతర దైవ కార్యాల అనుభవాలతో ఏర్పాట్లు చేయాలి**

**-అధికార యంత్రాంగానికి రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ, శ్రీధర్ బాబు ఆదేశం**





భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మే 6 (ప్రజా జ్యోతి): జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం త్రివేణి సంగమం వద్ద ప్రవహించే అంతర్వాహిని సరస్వతీ నదీ పుష్కరాలకు పటిష్ఠ ఏర్పాట్లు చేయాలని జిల్లా యంత్రాంగానికి రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ఐటీ, పరిశ్రమలు, చేనేత శాఖ శాఖల మంత్రి శ్రీధర్ బాబు ఆదేశించారు. మంగళవారం మంత్రి సురేఖ ఆధ్వర్యంలో కాళేశ్వరం సరస్వతీ పుష్కరాలపై డా బిఆర్ అంబేద్కర్ సచివాలయంలో దేవాదాయశాఖ మంత్రి కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. అత్యంత పవిత్రమైన ఈ త్రివేణి సంగమ పుష్కరాల కు మన రాష్ట్రం నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి లక్షలాది భక్తులు వస్తారని తెలిపారు. మే 14న రాత్రి 10.35 గంటలకు బృహస్పతి మిధున రాశిలోకి ప్రవేశించే సమయంలో పుష్కరకాలం ప్రారంభమవుతాయని, అప్పటికే ఏర్పాట్లన్నీ పూర్తి కావాలని స్పష్టం చేశారు. మరుసటి రోజు సూర్యోదయం నుంచి భక్తులు పుష్కర పుణ్యస్నానాలు ఆచరిస్తారని తెలిపారు. ఈ పుష్కరాల నిర్వహణ కోసం ప్రభుత్వం చేపట్టిన ఏర్పాట్ల వివరాలు భక్తులకు సమగ్రంగా తెలిపేందుకు కాళేశ్వరం సరస్వతి పుష్కరాల వెబ్ పోర్టల్, మొబైల్ యాప్‌ను రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, మంత్రి శ్రీధర్ బాబు ఇటీవల ప్రారంభించారు. సరస్వతీ పుష్కరాలకు వచ్చే భక్తులు, యాత్రికులకు సంబంధించిన వివరాలు తెలిపేందుకు వాటిని ప్రారంభించినట్లు మంత్రి కొండా సురేఖ తెలిపారు. సరస్వతీ పుష్కరాలు పండుగకు స్నాన ఘాట్ల విస్తరణతో సహా వివిధ అభివృద్ధి పనులను విస్తృతం గా చేపట్టినట్లు మంత్రులు తెలిపారు. ఈ పుష్కరాలు విజయవంతంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చాలా క్రియాశీలకంగా పని చేస్తుందన్నారు. సమ్మక్క సారక్క జాతర, కొమురవెల్లి కల్యాణం, భద్రాచలం కల్యాణం మాదిరి ఈ పుష్కరాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించుటకు ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టినట్లు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలని మంత్రి సురేఖ సూచించారు. 'ఉత్తరాన ప్రయాగ వద్ద, దక్షిణ భారతంలో కేవలం కాళేశ్వరంలోని త్రివేణి సంగమంలో మాత్రమే సరస్వతి నది అంతర్వాహినిగా ప్రవహిస్తుందని మంత్రి కొండా తెలిపారు. పవిత్ర సరస్వతీ పుష్కర స్నానం చేసిన వారికి సమస్త పాపములు తొలగిపోతాయని భక్తులు ప్రగాఢంగా విశ్వాసిస్తారని ఆమె తెలిపారు.సరస్వతి పుష్కరాల సందర్భంగా ప్రతి రోజు ఒక పీఠాధిపతి ఈ పుష్కర స్నానం చేయనున్నట్లు మంత్రి కొండా తెలిపారు. పుష్కర ప్రారంభం మే 15, 16వ తేదీన శ్రీ గురుమదనానంద సరస్వతి పీఠం, రంగంపేట, మెదక్ నుంచి శ్రీ శ్రీ శ్రీ మాధవానంద సరస్వతి స్వామిలు పాల్గొని సరస్వతి పుష్కరాలను ప్రారంభిస్తారన్నారు. ఈ సమీక్షా సమావేశంలో భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, సీఎస్ రామకృష్ణారావు, డీజీపీ జితేందర్, దేవాదాయ శాఖ ప్రిన్స్ పల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, ఆర్ అండ్ బీ ప్రిన్స్ పల్ సెక్రటరీ వికాస్ రాజ్, పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి సెక్రటరీ లోకేష్. కుమార్, సెర్ప్ సీఈఓ దివ్యా దేవరాజన్, దేవాదాయ శాఖ కమిషనర్ వెంకటరావు, భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరే ఇతర శాఖల ఉన్నతాధికారులు, ఆలయ ఈఓ మహేశ్, ఆలయ ప్రధాన, ఉప ప్రధాన అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

# ములుగు జడ్పీ కార్యాలయంలో ఏసీబీ దాడులు

**- రూ.25 వేలు లంచంతో చిక్కిన సూపరింటెండెంట్- భాగం పంచుకున్న మరో ఉద్యోగినిపై కేసు నమోదు**

**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి) :** ములుగు జిల్లా పరిషత్ కార్యాలయంలో అవినీతి నిరోధక శాఖ అధికారులు పక్కా సమాచారంతో దాడులు నిర్వహించగా రూ. 25 వేలు లంచం తీసుకుంటుండగా సూపరింటెండెంట్ సుధాకర్. పట్టుబడ్డాడు.తోటి ఉద్యోగి అనే విషయం మరిచి కనికరం లేకుండా లంచం డిమాండ్ చేశాడు.తనకు రావాల్సిన సెలవుల డబ్బుల కోసం బిల్లు చేయాలని అడిగితే తనకు రూ.60వేలు లంచం ఇవ్వాల్సిందేనని పట్టుబట్టగా బాధితుడు ఏసీబీకి పట్టించిన సంఘటన ములుగు జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ మంగళవారం జరిగింది. అందుకు సంబంధించిన వివరాలను డీఎస్పీ సాంబయ్య మీడియాకు వెల్లడించారు.ములుగు జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో గాదెగోని సుధాకర్ సూపరింటెండెంట్ గా పనిచేస్తున్నాడు.అదే కార్యాలయంలో వెంకటేష్ అనే ఉద్యోగి జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వర్తిస్తున్నాడు.అయితే కొన్ని నెలలు మెడికల్ లీవ్ తీసుకున్న ఉద్యోగి తనకు రావాల్సిన మెడికల్ లీవుల జీతంకు సంబంధించి బిల్లులను సిద్ధం చేసి ఎస్టీఓ కార్యాలయానికి సమర్పించాలని సూపరింటెండెంట్ కు విజ్ఞప్తి చేయగా అందుకు సూపరింటెండెంట్ తోటి ఉద్యోగి వెంకటేష్ ను రూ.60వేలు ఇవ్వాలని డిమాండ్ చేశాడు.దీనికి గాను మొదట సూపరింటెండెంట్ కు రూ.20వేలు,మరో ఉద్యోగిని సౌమ్యకు అదనంగా రూ. 5వేలు ఇవ్వాలని మెలిక పెట్టాడు.మిగిలిన రూ.40 వేలు బిల్లు సాంక్షన్ అయ్యాక ఇవ్వాలని ఒప్పందం కుదుర్చుకున్నారు.అయితే న్యాయంగా తనకు రావాల్సిన డబ్బులకు సంబందించి బిల్లు చేయమని అడిగితే లంచం డిమాండ్ చేయడం పట్ల విసిగిపోయిన ఉద్యోగి వెంకటేష్ వరంగల్ రేంజ్ ఏసిబీ అధికారులను సంప్రదించగా మంగళవారం ములుగు జడ్పీ కార్యాలయంలో రూ.25 వేల లంచం తీసుకుంటుండగా సూపరింటెండెంట్ జి. సుధాకర్ ను ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.సుధాకర్ తోపాటు ఉద్యోగిని సౌమ్యను అదుపులోకి తీసుకొని విచారించారు. ప్రత్యేకంగా కెమికల్స్ తో పరీక్షలు నిర్వహించి లంచం తీసుకోవడాన్ని ధృవీకరించుకొని ఇద్దరిని అదుపులోకి తీసుకున్నామని,వారి నుండి రూ.25వేలు స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు.బుధవారం వారిని ఏసిబి కోర్టులో హాజరుపరుచనున్నట్లు డీఎస్పీ సాంబయ్య తెలిపారుతోటి ఉద్యోగి పట్ల నిజాయితీగా పని చేయాల్సిన ఉద్యోగులు సాటి ఉద్యోగి వద్దనే లంచం తీసుకోవడంతో వారిని అరెస్ట్ చేశామన్నారు.వారిపై విచారణ కొనసాగుతుందని అన్నారు.ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగులు లంచం డిమాండ్ చేస్తే ఏసీబీ అధికారులకు పూర్తి సమాచారం ఇవ్వాలని, అందుకు టోల్ ఫ్రీ నెంబర్ 1064కు గానీ,లేదా 94404 46106 నెంబరులో సంప్రదించాలని తెలిపారు. ఫిర్యాదుదారుల వివరాలు ఎవరికి తెలియకుండా గోప్యంగా ఉంచుతామని తెలియజేశారు.




# బెల్ బ్రాండ్ ఇండస్ట్రీపై ఫుడ్ సేఫ్టీ అధికారుల దాడులు



**వరంగల్ సిటీ, మే 06 (ప్రజాజ్యోతి):** వరంగల్ నగరం గొర్రెకుంట ప్రాంతంలోని బెల్ బ్రాండ్ ఇండస్ట్రీ స్వీట్స్ మరియు కారా మిక్చర్ తయారీ కేంద్రంపై తెలంగాణ రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ టాస్కోర్స్ బృందం మంగళవారం ఆకస్మిక దాడులు చేపట్టారు. తెలంగాణ రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ ఆదేశాల ప్రకారం తెలంగాణ రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ టీం హెడ్, జోనల్ అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ వి జ్యోతిర్మయి ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ ఫుడ్ ఇన్స్పెక్టర్స్ రోహిత్ రెడ్డి, స్వాతి, శ్రీషికలతో కూడిన బృందం గొర్రెకుంటలోని శ్రీ భవాని స్వీట్స్ మరియు కారా తయారీ కేంద్రం (బెల్ బ్రాండ్) లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తయారీ కేంద్రం నందు కారా మరియు స్వీట్స్ తయారు చేసే పరిసరాలు పూర్తిగా అపరిశుభ్రంగా ఉండడం, ఫుడ్ హ్యాండ్లర్స్ సరైన పరిశుభ్రతను పాటించకపోవడం, హెయిర్ క్యాప్స్ మరియు హ్యాండ్ గ్లౌజ్ ఉపయోగించకపోవడం, తుప్పు పట్టిన యంత్రాలను ఆహార పదార్థాల తయారీకి ఉపయోగించడం, గోడలు మరియు పైకప్పులో బూజు పట్టి ఉండడం, కాలం చెల్లిన బిస్కెట్స్ మరియు ఇతర కన్ఫెక్షనరీ పదార్థాలు, శనగపప్పు లాంటివి గుర్తించడంపై ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ టీం హెడ్ అయిన వి. జ్యోతిర్మయి తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. అప్పటికప్పుడే సుమారు రెండు లక్షలు నలభై వేల రూపాయల విలువగల 1800 కిలోల కాలం చెల్లిన శనగపప్పు, సుమారు లక్షల 50 వేల రూపాయల విలువ గల లేబుల్ డిఫెక్ట్స్ కలిగినటువంటి ఇతర కన్ఫెక్షనరీ ప్రజల ఆరోగ్యానికి భంగం కలగకూడదని వాటిని ఎఫ్ ఎస్ ఎస్ 2006, చట్టం ప్రకారం సీజ్ చేసి నోటీసులు జారీ చేశారు. మరియు అనుమానిత శాంపిల్లను సేకరించి హైదరాబాద్లో గల ల్యాబ్ కి పంపించి, నివేదిక ఆధారంగా కల్తీ అని నిర్ధారణ అయితే వారిపై చట్టరీత్య చర్యలు ఉంటాయని తెలిపారు. ఈ రకమైన ప్రజారోగ్యంతో చెలగాటమాడే ఆహార తయారీదారులు మరియు ఆహారం అమ్మేవారు ఆహార పరిరక్షణ ప్రమాణాలను పాటించి, ఫుడ్ సేఫ్టీ నిబంధనలకు అనుగుణంగా ఆహారాన్ని ప్రజలకు విక్రయించాలని హెచ్చరిస్తూ లేనియెడల చట్ట ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేస్తూ అవసరమైతే సంబంధిత శాఖ సహాయంతో సీజ్ కూడా చేస్తామని హెచ్చరించడం జరిగింది. ఆహారాన్ని తయారుచేసి, నిలువ చేసి, రవాణా చేసి ప్రజలకు అమ్మే వ్యాపారస్తులు కల్తీల పట్ల అవగాహన పెంచుకోవాలని, ప్రజలకు స్వచ్ఛమైన శుచి, శుభ్రత గల ఆహార పదార్థాలను మరియు ఆహార వ్యాపారులు సరైన బాధ్యతతో వ్యవహరించాలని, సురక్షితమైన కల్తీ లేని ఆహారాన్ని ప్రజలకు అందించవలసిందిగా వ్యాపారస్తులను టాస్క్ ఫోర్స్ టీం హెడ్ వి. జ్యోతిర్మయి సూచించారు. ఈ నిబంధనలు పాటించని యెడల చట్ట ప్రకారం శిక్షకు గురి కాబడతారని హెచ్చరించడం జరిగింది. ఈ టాస్క్ ఫోర్స్ దాడులలో అధికారులతో పాటు పలువురు సిబ్బంది పాల్గొన్నారు.






## వర్ధన్నపేట ఎక్సైజ్ స్టేషన్లో

# వాహనాల వేలం పాట

**వర్ధన్నపేట, మే 6 ( ప్రజా జ్యోతి):**



ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ వర్ధన్నపేట పరిధిలోని వర్ధన్నపేట, రాయపర్తి, పర్వతగిరి సంగెం మండలంలో వివిధ ఎక్సైజ్ నేరాలలో పట్టుబడిన ద్విచక్ర వాహనాలను మంగళవారం 06-05-2025 . ఉదయం 10 గంటలకు ప్రొహిబిషన్%డ% ఎక్సైజ్ స్టేషన్ వర్ధన్నపేట నందు ప్రొహిబిషన్%డ% ఎక్సైజ్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ వరంగల్ ఆధ్వర్యములో వేలం పాట జరిగినది. ఈట్టి వేలం పాట లో మొత్తం 15 ద్విచక్ర వాహనలను వేలం లో విక్రయించగా మొత్తం 144000. వాటికి జిఎస్టి రూపంలో 22830 వచ్చినాయి. ఈట్టి మొత్తం 166830 రూపాయలు వచ్చినాయి అని స్టేషన్ హౌస్ ఆఫీసర్ స్వరూప తెలిపారు.

## తప్పుడు ప్రచారాలను తిప్పి కొడుతూ...

# పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలి

**- పాలకుర్తి నియోజకవర్గం**

**యూత్ కాంగ్రెస్ నాయకులు రాజేష్ నాయక్**



**కొడకండ్ల రూరల్ ,మే 6 (ప్రజా జ్యోతి):** ప్రభుత్వం చేపడుతున్న అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు చేరాధిస్తూ అర్థమయ్యే విధంగా వివరిస్తూ పార్టీ బలోపేతం కోసం కృషి చెయ్యాలని రాజేష్ నాయక్ గ్రామాల యూత్ నాయకులకు పిలునిచ్చారు.మంగళవారం మండలంలోని ఏడునూతుల, నర్సింగాపురం గ్రామంలో యూత్ కాంగ్రెస్ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేష్ నాయక్ మాట్లాడుతూ ప్రతి గ్రామ యూత్ నాయకులు అన్న ప్రజా ప్రభుత్వం చేస్తున్న అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అర్థమయ్యే విధంగా వివరిస్తూ పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేసిన వారికి గుర్తింపు లభిస్తుందని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి ప్రచారాలను తిప్పి పుట్టాలని రానున్న స్థానిక ఎన్నికల్లో అన్ని గ్రామ పంచాయతీలో జడ్పిటిసి, ఎంపీటీసీ,సర్పంచ్లు ల స్థానాలను కైవసం చేసుకోవాలని సూచించారు. పార్టీలో క్రమశిక్షణతో మెలగాలని యూత్ నాయకులకు రాజేష్ నాయక్ దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల యాకేష్ యాదవ్, ఏఎంసీ డైరెక్టర్ వల్ల బూజు రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి సోమ నరసయ్య, సీనియర్ నాయకులు సునీల్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మురారి శెట్టి అంజయ్య , ఎడునూతుల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకన్న, నర్సింగపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రంగయ్య ,శ్రీనివాస్ ,శ్రీకాంత్, ఎడు నూతుల కాంగ్రెస్ అధ్యక్షులు వెంకన్న ,నర్సింగాపురం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వినోద్ తోపాటు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల వెరిఫికేషన్ చేస్తున్న అధికారులు

**- లబ్దిదారుల ఎంపిక లో వెరిఫికేషన్**

**- పేదవారికి ఇండ్లు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్న అధికారులు**





**కోడకండ్ల రూరల్ ,మే 6 (ప్రజా జ్యోతి):** ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికల్లో భాగంగా గ్రామంలో అధికారులు వెరిఫికేషన్ ప్రక్రియను ప్రారంభించారు. ప్రభుత్వం పాలకుర్తి నియోజకవర్గంలో మొత్తం 3500 ఇందిరమ్మ ఇండ్లు తొలి విడతల్లో కేటాయించింది.అయితే కోడకండ్ల మండలంలోని వివిధ గ్రామాలకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్లకు గ్రామ ఇందిరమ్మ కమిటీ గ్రామంలో ఉన్న అర్హులైన వారి పేర్లను సెలెక్ట్ చేసి అధికారులకు పంపించింది.కాగా మంగళవారం మండలంలోని వివిధ గ్రామాలకు కోడకండ్ల స్పెషల్ ఆఫీసర్ రవీందర్, గ్రామాల ఇందిరమ్మ ఇళ్ల స్పెషల్ ఆఫీసర్ ఎంపిడిఓ శేషాద్రి లు ఇందిరమ్మ కమిటీ ఇచ్చిన లబ్ధిదారుల పెర్లల్లో ఎవరు అర్హులు ?ఎవరు అనర్హులు? అని చూసేందుకు బోడోనికుంట తండా , ఏడునూతుల గ్రామంలో ఇంటింటికీ తిరిగి రి వెరిఫికేషన్ చేశారు. ఈ సందర్భంగా మండల స్పెషల్ ఆఫీసర్ , గ్రామాల ఇందిరమ్మ ఇళ్ల వెరిఫికేషన్ ఎంపిడిఓ లు మాట్లాడుతూ... తొలి విడతల్లో నిరుపేదలకు మాత్రమే ఇల్లు ఇచ్చే విధంగా వెరిఫికేషన్ చేస్తున్నామని అనర్హులను గుర్తించి రిజెక్ట్ చేస్తున్నామని తెలిపారు.

## ఆదివాసీ ఆణిముత్యం కుంజ వరలక్ష్మి ని అభినందించిన మంత్రి సీతక్క



**కొత్తగూడ మే 6 ప్రజాజ్యోతిః** పట్టేడు కోయ గిరిజన సంస్కృతి సంప్రదాయాలు- అధ్యయనంపై సాహిత్య పుస్తకాన్ని రూపొందించడం అభినందనీయం: మంత్రి దనసరి అనసూయ సీతక్క సమాజంలో రోజు రోజుకు మరుగున పడుతున్న ఆదివాసీ తెగలపై పట్టెడ కోయ గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు- అధ్యయనం అనే అంశంపై ఆదివాసి ఆడబిడ్డ కుంజా వరలక్ష్మి సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయంలో ఎంపీల్ పరిశోధన ఆధారంగా రూపొందించిన పుస్తకాన్ని తెలంగాణ పంచాయతీ రాజ్ %ఠ% గ్రామీణ అభివృద్ధి మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క చేతుల మీదుగా మంగళవారం హైదరాబాద్ ప్రజా భవన్ లో ఆవిష్కరించడం జరిగినది. అనంతరం మాట్లాడుతూ ఆదిమ కాలం నాటి ఆదివాసి తెగలు కాలక్రమమైన మరుగున పడుతున్న తరుణంలో ఆదివాసి ఆణిముత్యం కుంజా వరలక్ష్మి ఈశ్వర గూడెం కొత్తగూడ మండలం మహబూబాబాద్ జిల్లా ఏజెన్సీ ప్రాంతంలో పుట్టి సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీలో తెలుగు విభాగంలో గోల్డ్ మెడల్ సాధించటం స్త్రీ లోకానికి ఆదర్శనీయం. ఈమె ఎంతో కష్టపడి, అనేక ఓడిదుడుకులను ఎదుర్కొని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం జానపద గిరిజన జ్ఞానపీఠంలో ప్రాజెక్టు ఫెలో గా ఆచార్య బట్టు రమేష్ పర్యవేక్షణలో పట్టెడ కోయ గిరిజన సాంస్కృతి సాంప్రదాయలు- అధ్యయనం అనే అంశంపై సమగ్ర సాహిత్యం గ్రంథాన్ని రూపొందించడం అభినందనీయం.

కృషి ఉంటే మనుషులు ఋషులవుతారు అనే సామెత ఆదివాసి ఆడబిడ్డ కుంజా వరలక్ష్మి పట్టుదల కృషికి నిదర్శనం అని అన్నారు. అంతరించిపోతున్న ఆదిమ తెగల చరిత్రకు జీవం పోసి సజీవంగా నిలిపేందుకు తాను చేపట్టిన పరిశోధన అధ్యయన గ్రంథంగా భావితరాలకు అందించి బాసటగా నిలిచారని అన్నారు. పూర్వకోయ తెగల చరిత్ర ఎంతో విశిష్టత మైనది. అంతటి గొప్ప సంస్కృతి సాంప్రదాయాలు కలిగిన ఆదివాసీ తెగలు ఒకటి పట్టేడ కోయ పూర్వ చరిత్రను వెలికి తీసి జానపద సాహిత్యానికి మూలం తాను రచించిన పుస్తకం ద్వారా ఈ సమాజానికి పరిచయం చేశారని అన్నారు. నాటి కోయ తెగల చరిత్రని నేటి సమాజం అనుసరిస్తూ సంస్కృతి, సాంప్రదాయాలు కొనసాగిస్తున్నారని గుర్తు చేశారు. కోయ తెగల జీవన విధానం సంస్కృతి, సాంప్రదాయాలు సాహిత్యంపై భవిష్యత్తులో విస్తృతంగా అధ్యయనం చేపట్టి భావితరాలకు మౌఖిక సాహిత్యాన్ని అందించవలసిన అవసరం నేటితరం విజ్ఞులైన ఆదివాసి సమాజంపై ఉందని తెలియజేశారు. అనంతరం ఎంపీల్ పరిశోధన పర్యవేక్షకుడు తెలుగు విశ్వవిద్యాలయం ఆచార్య బట్టు రమేష్ మాట్లాడుతూ ఆదిమ తెగలైన ఆదివాసులపై విస్తృతంగా పరిశోధనలు చేసి వారి యొక్క పూర్వ చరిత్ర ఆచార వ్యవహారాలు, సంస్కృతి సాంప్రదాయాలు, సంగీత కళలను సాహిత్య రూపంలో తీసుకురావడం కోసం తెలుగు విశ్వవిద్యాలయం అన్ని విధాల సహకారం అందిస్తుందని పేర్కొన్నారు. అనంతరం చందా లింగయ్య దొర మాజీ ఎమ్మెల్యే మరియు జిల్లా పరిషత్ చైర్మన్, ఆదివాసి జేఏసీ జాతీయ కన్వీనర్ మాట్లాడుతూ... ఆదివాసీ తెగలు పూర్వకాలంలోనే పని విభజన, సమిష్టి జీవన విధానాన్ని సమాజానికి పరిచయం చేశారని గుర్తు చేశారు. నేడు విశ్వవిద్యాలయాల్లో ఉన్నత విద్య అభ్యసిస్తున్న యువత ఆదివాసీ తెగల యొక్క పూర్వ చరిత్ర, అధ్యయనం చేసి సాహిత్య రూపంలో తీసుకురావడానికి ప్రయత్నం చేస్తున్నందుకు అభినందించే. భవిష్యత్తు కాలంలో పట్టేడ కోయతో పాటు 9 తెగల ఆదివాసి ప్రజల స్థితిగతులపై పూర్తి స్థాయిలో అధ్యయనం చేసి భావితరాలకు సాహిత్యాన్ని అందించవలసిన బాధ్యత విశ్వవిద్యాలయాల్లో ఉన్నత చదువులు చదువుతున్న విద్యార్థులపై ఉందని అన్నారు. ఈ సందర్భంగా ఆదివాసి ఆడబిడ్డ కుటుంబం, చదువు సమతుల్యంగా భావించి తెలుగు విశ్వవిద్యాలయంలో వికసించిన విద్యా కుసుమ. దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్ మాట్లాడుతూ ఆదివాసీ సమాజాన్ని సంస్కృతినీ ప్రతిబింబించే గ్రంథంగా అన్నారు. ఈ గ్రంథంతో వరలక్ష్మి ఆగిపోకుంట భవిష్యత్లో ఆదివాసీ సంస్కృతి పై అనేక గ్రంథాలు తీసుకురావాలని చూపించాడు. కుంజా వరలక్ష్మి, వజ్జా నర్సింగరావులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆత్రం భుజంగరావు, ఆత్రం సగుణ, వెంకటేష్, నిజాం కాలేజ్ వైస్ ప్రిన్సిపాల్ ఆప్కా నాగేశ్వరరావు, రచయిత సామాజిక విశ్లేషకులు శోభ రమేష్, తెలుగు విశ్వవిద్యాలయం సూపరిటెండెంట్ గట్టుపల్లి రాంబాబు, ఉస్మానియా యూనివర్సిటీ రీసెర్చ్ స్కాలర్స్, వట్టం ఉపేందర్ తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు,సాగబోయిన పాపారావు, అరేం అరుణ్ కుమార్, లా స్టూడెంట్స్ సోందే అన్సార్, సోలం అనిరుత్ ఖమ్మం, వరంగల్, ఆదిలాబాద్ ఆదివాసీ సంఘాలు, ఉపాధ్యాయ మేధావులు తదితరులు పాల్గొన్నారు.

## నేడే మంత్రి పొంగులేటి పర్యటన

**- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు**

**- ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**



**వాజేడు, మే 06, (ప్రజాజ్యోతి):** రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వాజేడు మండలంలో నేడు బుధవారం పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ కార్యక్రమాలలో పాల్గొననున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. మండలంలో మంత్రి పర్యటించనున్న ప్రదేశాలను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మంగళవారం పరిశీలించారు. బుధవారం ఉదయం వాజేడు మండలంలోని టేకులగూడెం, వాజేడునాగారం, ఏడ్జర్లపల్లి గ్రామాలలో మంత్రి పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతిరాజ్ ఈఈ అజయ్ కుమార్, మండల ప్రత్యేక అధికారి సర్దార్ సింగ్, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపిడిఓ విజయ, ఎంపిఓ శ్రీకాంత్ నాయుడు, డిటి సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రసాద్ రాజు, ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు ఉన్నారు.

## దివ్యాంగుడికి చేయూత



**వరంగల్ సిటీ, మే 06(ప్రజాజ్యోతి):** వరంగల్ నగరంలోని ఎం.జీ.ఎం సెంటర్ లో చిరు వ్యాపారం చేసే జన్ను మల్లేశం అనే దివ్యాంగుడికి బెంగళూరులో నివాసం ఉంటున్న వడ్లకుంట రాఘవేంద్ర రావు కుటుంబ సభ్యుల దాతల సహాయంతో బొగ్గారపు రామకృష్ణ ఆధ్వర్యంలో జీవనోపాధి కొరకు వ్యాపారం చేసుకోవడానికి చేయూత అందించారు. మంగళవారం మల్లేశం కు చెందిన డబ్బాలో జనరల్ స్టోర్ నడుపుకొనుటకు అవసరమైన సరుకులను ఉచితంగా అందించారు. ఈ సందర్భంగా నవతెలంగాణ వికలాంగుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు ఎండి అజీమ్ మాట్లాడుతూ దివ్యాంగుడు మల్లేషం దాతలు అందించిన సహకారంతో జీవనోపాధి పొందుతూ సమాజంలో ఆత్మవిశ్వాసంతో బ్రతకగలుగుతాడు. అందుకు సహకరించిన బొగ్గారపు రామకృష్ణ మరియు వారికి సహకరిస్తున్న దాతలకు దివ్యంగుల పక్షాన కృతజ్ఞతలు తెలియజేస్తు, ఇదే విధంగా భవిష్యత్తులో కూడా దివ్యాంగులకు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల రాష్ట్ర అధ్యక్షులు ఎండి అజీమ్, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు బండి చక్రపాణి, జిల్లా అధ్యక్షులు గై సతీష్ కార్యదర్శి బత్తిని రాజు మరియు రఫీ, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు అందుబాటులో వైద్య సేవలు

**- డాక్టర్ ఎన్ .సందీప్**



**మహాముత్తారం,మే 6. ప్రజాజ్యోతిః**మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అన్ని రకాల వైద్య సేవలు అందించబడుతాయని మండల వైద్యాధికారి డాక్టర్ ఎన్ .సందీప్ తెలిపారు.అదే విధంగా పాము తేలు కుక్క కాట్లకు మందులు అందుబాటులో ఉన్నాయని అన్నారు.అన్ని రకాల టెస్ట్ లు చేయబడునని మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు వైద్య సేవలు వినియోగించుకోవాలని డాక్టర్ ఎన్ .సందీప్ సూచించారు.

## ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపుల్లో నిరుపేదలకు అన్యాయం ఎంపీడీవోకు వినతిపత్రం

**రఘునాథపల్లి, మే 6 ( ప్రజాజ్యోతి):** ఇందిరమ్మ ఇండ్ల జాబితా తయారు చేయబడిన ఇందిరమ్మ కమిటీ సభ్యులు చేసినది పూర్తిగా రద్దు చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. మంగళవారం మేకలగట్టు గ్రామంలో మండల వ్యవసాయ శాఖ అధికారి సెలక్షన్ జాబితా ను విచారణపై చేసిన సర్వే ను రద్దు చేసి సర్వేను మరల నిర్వహించి సరైన నిరుపేద లబ్ధిదారులను ఎంపిక చేయాలని ఎంపీడీవోను కోరడం జరిగింది. చాలామంది నిరుపేదల ఇండ్లు కూలిపోవడం, వర్షాల వల్ల తలదాచుకోవడానికి సరైన జీవన ఆవాసం లేకపోవడం వలన చాలా ఇబ్బందులు పడుతున్నారు. అలాంటి నిజమైన నిరుపేదలను గుర్తించకుండా కమిటీ సభ్యులు వారికి అనుగుణంగా ఉన్నవారికి ఇండ్ల జాబితా ఎంపిక చేశారు. అర్హులైన వారు ల్ 1లో ఉన్నవారికి కూడా సెలక్షన్ ప్రయోక్రియలో పేరును పొందుపరచలేదు. చాలా వరకు అన్యాయం జరిగింది. **గ్రామ ప్రజల డిమాండ్ ఏమనగా!**

1. ఇంద్రమ్మ సెలెక్షన్ ప్రక్రియపై న్యాయమైన విచారణ చేపట్టాలి.
2. అర్హత కలిగిన బాధితుల పేర్లను జాబితాలో చేర్చాలి.




3. ఎంపిక ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి.

గ్రామపంచాయతీలో పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో వివరణ అడిగిన ఏమి సమాధానం ఇవ్వకుండా అధికారి మరియు కమిటీ సభ్యులు వెళ్ళిపోయారు.

కావున తక్షణమే రీ సర్వే చేసి నిరుపేద లబ్ధిదారులను చేర్చగలరు. ఈ కార్యక్రమంలో ముక్క నరేందర్, జలగం మణెమ్మ ,ఎం వసంత, ఈ నర్సింగరావు, ఏం ప్రభాకర్, పండుగ హరీష్ ,సట్ల మధు, జి రాజశేఖర్ ,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతి భవన్ ను ముట్టడి చేస్తాం

**- ఏఎన్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కొర్స నర్సింహామూర్తి- ప్రభుత్వంపై అగ్రహంతో రోడ్డుపై బైఠాయించిన మొక్క జొన్న రైతులు**

**- ఆర్గనైజర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్**



**వాజేడు మే 06, (ప్రజాజ్యోతి):** బహుళజాతి మొక్కజొన్న కంపెనీలు చేసిన మోసానికి కుదేలైన రైతులు నష్టపరిహారం కోసం డెబ్బై రోజులుగా ఆందోళన చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మండలంలోని పూసూరు బ్రిడ్జి వద్ద 7వందల మంది మొక్క జొన్న రైతులు మంగళవారం జాతీయ రహదారిపై సుమారు రెండు గంటల పాటు భైఠయించారు. నష్టపోయిన రైతులకు ఇస్తానన్న నష్టపరిహారం ఇవ్వకుండా ఆర్గనైజర్లు, కంపెనీ ఉద్యోగులు అడ్డుపడుతున్నారని ఏఎన్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కొర్స నర్సింహా మూర్తి ఆరోపించారు. ఈ సందర్భంగా కొర్స నరసింహామూర్తి మాట్లాడుతూ డెబ్బై రోజుల నుండి ఏజెన్సీ రైతులు ఆందోళన చేస్తుంటే నష్టపరిహారం ఇస్తామని తాత్సరం చేస్తున్నారని, వ్యవసాయ కమిషన్ చైర్మన్ కొందండ రెడ్డి ముందు హైటెక్, సింజెంట, మొన్సెంట, బేయర్ కంపెనీల ఆర్గనైజర్లు, కంపెనీల ఉద్యోగులు రైతులకు అణా పైసా కూడా పెట్టుబడి ఇవ్వలేదని చెప్పినారని, కలెక్టర్ దివాకరా టి.ఎస్ ఆర్గనైజర్లకు మనీ ల్యాండరింగ్ నోటీసులు ఇస్తే ఏ ఒక్క రైతుకు అప్పులు ఇవ్వలేదని వివరణ ఇచ్చారని, నష్టపరిహారం చెల్లిస్తామని ఆర్గనైజర్లు, కంపెనీ ప్రొడక్షన్ మేనేజర్లు ఒప్పుకుని కలెక్టర్ ముందు సంతకాలు పెట్టారాని, సుమారు పదిహేను కోట్ల రూపాయలు చెల్లించనున్నట్లు కంపెనీలు తెలిపాయని, ఎకరం సాగు చేసిన రైతు పైన డెబ్బై వేల రూపాయలు పెట్టుబడి పెట్టినట్టు హైటెక్ కంపెనీ ప్రొడక్షన్ మేనేజర్ ఒక తప్పుడు నివేదిక కలెక్టర్ కు సమర్పించినట్టు చూపారు, కానీ వాస్తవానికి బ్యాంక్ ఖాతా నుండీ ఒక్కో ఎకరానికి రైతుకు ఆర్గనైజర్ చెల్లించింది ఇరవై నుండీ ముప్పై వేల రూపాయలని, రైతుల బ్యాంక్ ఖాతాలను పరిశీలించడం ద్వారా కలెక్టర్ గుర్తించరాని, ఆర్గనైజర్లు జిల్లా కలెక్టర్ ని, వ్యవసాయ అధికారులను రాజకీయ ఒత్తిడులకు గురిచేసి వాళ్ళపని వారు చేసుకోకుండా అడ్డు పడుతున్నారని, ఏబిసి గ్రేడ్లు రద్దు చేసి అందరికి ఒకే గ్రేడ్ ఇచ్చి ఎకరానికి ఎనభై ఐదు వేల రూపాయలు కంపెనీలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కంపెనీ ఆర్గనైజర్ల పైన బలమైన కేసులు పెట్టక పోవడం కారణంగానే బయట ఉండి అధికారులను, రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని రైతులు మండిపడ్డారు. వ్యవసాయ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డిపైన రైతులు నమ్మకం పెట్టుకొని ఉన్నారని, కంపెనీ ఆర్గనైజర్ల దుశ్చర్యలతో రైతుల ఆశలు ఆడిఆశలు అయ్యాయాని రైతులు వాపోయారు. స్థానిక ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, ప్రాజెక్ట్ అధికారిని చిత్ర మిశ్రా రావాలని రైతులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. రెండు గంటలైనా అధికారులు ఎవరు రాకపోవడంతో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారని పోలీస్ అధికారులు సిఐ బండారి కుమార్, వాజేడు, వెంకటాపురం ఎస్ఐ లు కొప్పుల తిరుపతిరావు, రాజ్ కుమార్ లు రైతులను బలవంతంగా లేపే ప్రయత్నం చేశారని, రైతులు ఎమ్మెల్యే వచ్చేదాకా లేసేది లేదనడంతో చివరికి భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు చరవాణి ద్వారా రైతులతో మాట్లాడారు. వారం రోజుల్లో రైతులకు నష్టపరిహారం చెల్లించక పోతే త్వరలోనే ప్రగతి భవన్ ని ముట్టడి చేస్తామని హెచ్చరించారు. ఎమ్మెల్యే వెంకటాపురం వస్తానని, వచ్చిన తర్వాత రైతులతో అన్ని విషయాలు మాట్లాడి నష్టపరిహారం అందేలాగా చూస్తానని హామీ ఇవ్వడంతో రైతులు ధర్నా విరమించారు. జీఎస్పీ జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్, గిరిజన సంఘం నాయకులు జెజ్జరి దామోదర్ లు మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎస్ నాయకులు మోడెం నాగరాజు, కుంజ మహేష్, రైతు నాయకులు పాయం రాంబాబు, నాగుల ప్రవీణ్, చేలే రాజేష్, జాడి ఈశ్వర్, సాంబ మూర్తి, రైతులు పాల్గొన్నారు.

## రైతులు అప్రమత్తంగా ఉండాలి. వెస్ట్ జోన్ డిసిపి

**-రాజ మహేందర్ నాయక్**



**రఘునాథపల్లి, మే 6 ( ప్రజాజ్యోతి):** వర్ష సూచన కారణంగా రైతులకు మేం భరోసాగా ఉంటామని మీకు మేము ఎల్లవేళలా అందుబాటులో ఉంటమాని రైతులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని జనగామ వెస్ట్ జోన్ డిసిపి రాజా మహేందర్ నాయక్, సిఐ ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి రైతులకు సూచనలు ఇచ్చారు. మంగళవారం రఘునాథపల్లి మండలం నిడిగొండ గ్రామంలో ఐ కేపీ సెంటర్ ను సందర్శించి పలు సూచనలు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. రైతులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ ఎల్లవేళలా పంటలను కాపాడుకోవాలని ఈ సందర్భంగా ఇన్చార్జిని అడిగి ఫైళ్లను పరిశీలించారు రైతులు ఎలాంటి ఇబ్బంది పడకుండా తాము అండగా ఉంటామని భరోసా కల్పించారు... ఈ కార్యక్రమంలో కస్తూరి ఇంచార్జి అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్ల సమ్మె నోటీస్

**- సిఐటియు ఆధ్వర్యంలో వైద్యాధికారికి సమ్మె నోటీస్ అందజేత**

**వాజేడు, మే 06, (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలోని పిహెచ్ సీ వైద్యాధికారికి తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ఆశ వర్కర్ల సమ్మె నోటీసును మంగళవారం అందజేశారు. అనంతరం సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు కొప్పుల రఘుపతిరావు



మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను సవరించి నాలుగు లేబర్ కోడ్ లని తీసుకొచ్చిందని, పని గంటలు కూడా సవరించి ఎనిమిది గంటలకు బదులుగా 12 గంటలు చేసిందని, కార్మిక హక్కులను కాల రాస్తుందని, కార్మిక రంగాన్ని పట్టించుకోవడంలేదని, వ్యవసాయ రంగాన్ని పూర్తిగా దివాలా తీసిందని, దీంతో రైతులు, కార్మికులు రోడ్డున పడ్డారని, కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయకుండా వెట్టిచాకిరి చేయించుకుంటుందని, ప్రశ్నించిన కార్మికులపై కేసులు బనాయించి జేల్లపాలు చేస్తుందని, దేశవ్యాప్తంగా ఉద్యోగులు, కార్మికులు అసంఘటిత కార్మికులు, స్కీం వర్కర్లు, వ్యవసాయ కార్మికులు, రైతులు ఈనెల 20వ తేదీన సమ్మె చేస్తున్నారని, ఈ సమ్మెలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యాలం శాంతకుమారి, సరిత, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## హాస్పిటల్లో వాటర్ కూలర్ లను ఆవిష్కరించిన ఏరియా జనరల్ మేనేజర్

**భూపాలపల్లి రూరల్ , మే 6, (ప్రజా జ్యోతి):** భూపాలపల్లి సింగరేణి ఏరియా హాస్పిటల్ లో నూతనంగా ఏర్పాటు చేసిన వాటర్ కూలర్ లను జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి ప్రారంబించారు. వేసవికాలం దృష్టిలో ఉంచుకొని పేషెంట్ల వారి బందువులకు చల్లని మంచి నీరు అందించాలన్న ఉద్దేశంతో వాటర్ కూలర్లను ప్రారంభించారు. హాస్పిటల్ లో ప్రతి ఉద్యోగికి, ఉద్యోగి కుటుంబానికి త్వరగా వైద్యం అందేలా చూడాలని ఆయన సూచి%శీ%చారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం నాయకులు ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి మోట పలుకుల రమేష్, ప్రాతినిధ్య సంఘం ఐ ఎన్ టి యు సి బ్రాంచ్ ఉపాధ్యక్షులు మధుకర్ రెడ్డి, మహిళా విభాగం అధక్షురాలు మద్దినేని శేషారత్నం, డాక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీలో కలకలం


**-పురుమళ్ల శ్రీనివాస్ సస్పెన్షన్-పీసీసీ క్రమశిక్షణ కమిటీ సంచలన నిర్ణయం**

**-జిల్లా కాంగ్రెస్ పార్టీ వర్గ విభేదాలకు చెక్ పడ్డట్టేనా..? -కరీంనగర్ ప్రత్యేక ప్రతినిధి - నేటి ఉదయం**

**కరీంనగర్ :**
కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణా కమిటీ సంచలన నిర్ణయం తీసుకుంది. కరీంనగర్ అసెంబ్లీ ఇంఛార్జి పురుమళ్ల శ్రీనివాస్ ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. జిల్లాలో నెలకొన్న గ్రూప్ రాజకీయాలకు చెక్ పెట్టడంలో భాగంగా శ్రీనివాస్ ను సస్పెండ్ చేసినట్లు గుర్తించారు. అయితే ఇటీవల కాలంలో కరీంనగర్ జిల్లాలో నెలకొన పరిణామాలపై షోకాజ్ నోటీసులు ఇవ్వగా క్రమశిక్షణ కమిటీ జారీ చేసింది. శ్రీనివాస్ క్రమ శిక్షణా కమిటీ ఛైర్మన్ చిన్నారెడ్డికి ఇచ్చిన వివరణ సంతృప్తికరంగా లేదని స్పష్టం చేశారు. శ్రీనివాస్ వైఖరిని మార్చుకునేందుకు పార్టీ తగినంత సమయం ఇచ్చినప్పటికీ మార్పు రాలేదని గమనించామని, ఈ కారణంగానే పార్టీ సస్పెండ్ చేయాలని నిర్ణయించుకున్నామని చేసిన.

**బిగిసిన ఉచ్చు:**పురుమళ్ల శ్రీనివాస్ విషయంలో పీసీసీ క్రమశిక్షణ కమిటీ తీసుకున్న నిర్ణయంతో ఆయన చుట్టు బిగుసుకున్న ఉచ్చు చుట్టుకునేలా చేసింది. ఇప్పటికే పలుమార్లు షోకాజ్ నోటీసులు అందుకున్న పురుమళ్ల శ్రీనివాస్ కమిటీకి వివరణ ఇచ్చుకోవడంతో పాటు ఫిర్యాదులు కూడా చేశారు. అయితే కమిటీ మాత్రం ఆయన విషయంలో కఠిన నిర్ణయం తీసుకోవడం. అయితే జిల్లాలో నెలకొన్న పరిణామాల విషయంలో బహిరంగంగా మాట్లాడిన శ్రీనివాస్కు వెన్నుదన్నుగా నిలుస్తున్న వారు కూడా అండగా నిలవలేదన్న ఆవేదన ఆయనది అనుచరుల్లో వ్యక్తం అవుతోంది.

**మంత్రి పొన్నం వర్గంలో జోష్:**ఇంతకాలం మంత్రి పొన్నం ప్రభాకర్ లక్ష్యంగా పురుమళ్ల శ్రీనివాస్ చేసిన ఆరోపణల విషయంలో పీసీసీ క్రమ శిక్షణ సంఘం తీసుకున్న నిర్ణయంతో ఆయన వర్గంలో జోష్ వచ్చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆయన కుటుంబ సభ్యులకు అత్యంత సన్నిహితుడిగా ఉన్నాడన్న


SUSPENSION ORDERS – 6-5-2025

Our show cause notice served to you on 6-1-2025.
Your explanation of 11-1-2025.

The Disciplinary Action Committee of TPCC, has not satisfied with your explanation and decided to suspend you from the Cong[ress] party. Even then the party has given you enough time to mend your ways with regard to your behaviour with Congress party colleagues. But there is no change in your attitude.

Hence, you are suspended from the Congress party for indulging in anti-party activities.

The above orders will come into force immediately.


కారణంతో మీమాంసలో పార్టీ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో కొట్టుమిట్టాడిన పార్టీ శ్రేణులకు పీసీసీ డిసిప్లెనరీ కమిటీ తీసుకున్న నిర్ణయంపై సంతోషం వ్యక్తం అవుతోంది. కరీంనగర్ పార్లమెంట్ ఇంఛార్జి వెలిచాల రాజేందర్ పార్లమెంట్ పార్టీ నాయకులు, అంతకు ముందు వైద్యుల అంజన్ కుమార్ తో పాటు పలువురు పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ను కలిసి ఇక్కడి పరిస్థితులు వివరించడంతో క్రమ శిక్షణా కమిటీ ఈ నిర్ణయం తీసుకుంటుంది. ప్రధానంగా శ్రీనివాస్ పై ఉన్న కేసుల అంశం అధిష్టానం తీవ్రంగా పరిగణించబడుతుందని కూడా పార్టీ వర్గాల సమాచారం. ఏది ఏమైనా ఏడాది కాలంగా కరీంనగర్ కాంగ్రెస్ పార్టీలో నెలకొన్న పరిణామాలకు చెక్ పెట్టేందుకు అధిష్టానం ఏకంగా అసెంబ్లీ నియోజకవర్గ ఇంఛార్జీని పార్టీ సస్పెండ్ చేయడం మాత్రం చర్చకు దారి తీసింది.

# అక్కడ ఎన్ కౌంటర్-ఇక్కడ సరెండర్

**-బీజాపూర్ - భద్రాద్రి-బీజాపూర్**

**కరీంనగర్ :**
మావోయిస్టు పార్టీ ఏరివేతలో రెండు రాష్ట్రాల్లో వైవిధ్యమైన పరిస్థితులు నెలకొన్నాయి. పొరుగు రాష్ట్రంలో నక్సల్స్ ఏరివేతలో భాగంగా బలగాలు ఉక్కుపాదం మోపుతుంటే, తెలంగాణ రాష్ట్రంలో మాత్రం లొంగుబాట్ల పరంపర కొనసాగుతూనే ఉంది. మంగళవారం భద్రాద్రి, ములుగు జిల్లాలను ఆనకుని ఉన్న చత్తీస్ గడ్ లోని కర్రెగుట్టల్లో ఎన్ కౌంటర్ లో ఓ మావోయిస్టు నక్సల్ చనిపోగా, తెలంగాణాలోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ ముందు 14 మంది జన జీవన స్రవంతిలో కలిశారు. **కర్రె గుట్టల్లో....**చత్తీస్ గడ్ లోని బీజాపూర్ జిల్లా సరిహద్దు ప్రాంతంలో విస్తరించిన కర్రెగుట్టలపై సెర్చింగ్ ఆపరేషన్ ఇంకా కొనసాగిస్తూనే ఉన్నాయి అక్కడి బలగాలు. 12 రోజులుగా నిర్విరామంగా కొనసాగుతున్న ఈ ఆపరేషన్ లో మావోయిస్టులకు అత్యంత పట్టున్న ప్రాంతంపై పట్టు బిగించే పనిలో బలగాలు నిమగ్నం అయ్యాయి. డి ఆర్ జి, ఎస్ టి ఎఫ్, కోబ్రా, సిఆర్పిఎఫ్ బలగాలు జాయింట్ ఆపరేషన్ చేపట్టాయి. ఇప్పటి వరకు కర్రెగుట్టతో పాటు అనుసంధానంగా ఉన్న గుట్టల్లో జరిగిన ఎదురు కాల్పుల్లో నలుగురు మావోయిస్టులు చనిపోయారు. సోమవారం జరిగిన మరో ఘటనలో ఓ మహిళా నక్సల్ మృతదేహాన్ని, 303 రైఫిల్ ను స్వాధీనం చేసుకున్నాయి బలగాలు. అయితే గత 12 రోజులుగా సాగుతున్న కూంబింగ్ ఆపరేషన్ కారణంగా మావోయిస్టు పార్టీకి చెందిన కీలకమైన నాయకులు, దళ సభ్యులు చనిపోవడమో లేక గాయాల బారిన పడి ఉంటారని బస్తర్ రేంజ్ పోలీసు అధికారులు అంచనా వేస్తున్నారు. అత్యంత క్లిష్టమైన పరిస్థితులను ఎదుర్కొంటూ బలగాలు మావోయిస్టులను ఏరివేసేందుకు సెర్చింగ్ ఆపరేషన్ నిర్విరామంగా కొనసాగిస్తున్నాయని చెప్తున్నారు. ఈ గుట్టలపై నక్సల్స్ ఏర్పాటు చేసుకున్న వందలాది స్థావరాలను, బంకర్లను బలగాలు ధ్వంసం చేశాయని పోలీసు అధికారులు వెల్లడించారు. కర్రె గుట్టలపై టన్నుల కొద్ది పేలుడు పదార్థాలు, పెద్ద ఎత్తున నిత్యవసరాలు, మందుగుండును స్వాధీనం చేసుకున్నట్టుగా ప్రకటించారు. ఈ ఏరివేతలో డి ఆర్ జి, ఎస్ టి ఎఫ్, కోబ్రా, సి ఆర్ పి ఎఫ్ జవాన్లు మందు పాతరలు పేల్చివేతలో గాయపడ్డారని వారంతా క్షేమంగానే ఉన్నారని కూడా తెలిపారు.




**భద్రాద్రి జిల్లాలో...**కర్రె గుట్టలు విస్తరించి ఉన్న సరిహద్దు ప్రాంతమైన తెలంగాణలోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో చత్తీస్ గడ్, మహారాష్ట్ర తెలంగాణలకు చెందిన మావోయిస్టు నక్సల్స్ లొంగిపోయేందుకు ముందుకు వస్తూనే ఉన్నారు. ఈ ఏడాదిలో ఆయా రాష్ట్రాలకు చెందిన 227 మంది మావోయిస్టులు ఒక్క భద్రాద్రి జిల్లాలోనే లొంగిపోయారని జిల్లా ఎస్పీ బి రోహిత్ రాజు మీడియాకు వెల్లడించారు. మంగళవారం ఎస్పీ ముందు లొంగిపోయిన వారిలో ఇద్దరు ఏసీ ఎం లు, నలుగురు పార్టీ సభ్యులు, ముగ్గురు ఆర్ పి సి మిలీషియా సభ్యులు, ఒక కేఎంఎస్ సభ్యుడు, ఒక విఎంసి మెంబర్ ఉన్నారు. వీరంతా కూడా చత్తీస్ గడ్, మహారాష్ట్రలలోని దండకారణ్యంలోని వివిధ ప్రాంతాల్లో పార్టీ కార్యకలాపాల్లో పని చేస్తున్నారని ఎస్పీ వెల్లడించారు. భద్రాద్రి జిల్లా పోలీసులు, సి ఆర్ పి ఎఫ్ 81, 141 బెటాలియన్ అధికారుల ముందు ఆపరేషన్ చేయూత కార్యక్రమానికి ఆకర్షితులై సరెండర్ అయ్యారు. వీరంతా కూడా లొంగుబాట పట్టిన మావోయిస్టు శ్రేణులకు అందిస్తున్న సహకారాన్ని గుర్తించి ముందుకు వచ్చారని ఎస్పీ తెలిపారు. లొంగిపోయిన వారికి తెలంగాణ ప్రభుత్వం కల్పిస్తున్న పునరావాసం అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, సాధారణ జీవనం సాగించేందుకు అవసరమైన పరిస్థితులు కల్పిస్తామన్నారు.

# పద్దెనిమిది నెలల్లో కాంగ్రెస్ చేసిన అభివృద్ధి శూన్యం




**తొర్రూరు, మే 6 ( ప్రజా జ్యోతి ):**
గడచిన 18 నెలల కాలంలో అధికార కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం లో చేసిన అభివృద్ధి శూన్యమని మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం డివిజన్ కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూమాజీ మంత్రి దయాకర్ రావు హయాంలో పాలకుర్తి నియోజకవర్గం లోని పలు మండలాల్లో చేసిన అభివృద్ధిని తమ ఖాతాలో వేసుకోవడానికి కాంగ్రెస్ యత్నించడం హాస్యాస్పదమన్నారు. తొర్రూరు లో మినీ ట్యాంక్ బండ్ పనులు దయన్న హయాంలో మంజూరు అయితే ఇప్పుడు కాంగ్రెస్ ఎమ్మెల్యే కొబ్బరికాయలు కొట్టి ప్రారంభోత్సవాలు చేయడం సిగ్గుచేటన్నారు. తొర్రూరు పట్టణంతోపాటు, మండల వ్యాప్తంగా బీఆర్ఎస్ హయాంలో దయన్న చేసిన పనులు తప్ప మరేమీ కనిపించడం లేదన్నారు. బీఆర్ఎస్ పాలనకు, కాంగ్రెస్ పాలనకు తేడా నక్కకు నాగలోకానికి ఉన్నంత ఉందన్నారు. దయన్న హయాంలో జరిగిన అభివృద్ధిపై, ప్రస్తుత ఎమ్మెల్యే చేసిన అభివృద్ధిపై చర్చించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. కాంగ్రెస్ నియోజకవర్గ స్థాయి సమావేశంలో పార్టీ అధికారంలోకి రావడానికి చెమట చిందించిన నాయకులను పక్కకు పెట్టి కొత్తగా వచ్చిన నేతలను కూర్చోబెట్టుకున్నారన్నారు. ఆ పార్టీలో కష్టపడిన కార్యకర్తలకు స్థానం లేదని ఆ పార్టీ కార్యకర్తలకే అర్థమైందన్నారు. ప్రతిపక్షాల నాయకులను ఉన్నపలంగా చేర్చుకుంటున్నారని, వారే కాంగ్రెస్ ను ఓడిస్తారని స్పష్టం చేశారు. అన్ని రంగాల్లో ప్రభుత్వం విఫలమైందని, ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి పాలన చేత కావట్లేదని చేతులెత్తేశాడని పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరడం ఖాయమన్నారు. ఈ సమావేశంలో పిఎసిఎస్ డైరెక్టర్ జనార్దన్ రాజు, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి నలమాస ప్రమోద్, నాయకులు ఈనెపల్లి శ్రీనివాస్, ఎస్.కె అంకుస్, మాలోత్ కాలు నాయక్, లేగల వెంకట్ రెడ్డి, మాచర్ల వెంకన్న, కుమారస్వామి, దామోదర్ రెడ్డి, గోసంగి భాస్కర్, సోమలింగం, పయ్యావుల రామ్మూర్తి, బాబు నాయక్, ఎర్రం రాజు, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు వేసవి శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**స్కూల్ ప్రధాన ఉపాధ్యాయురాలు కె పూర్ణమ్మ**

**భద్రాద్రి కొత్తగూడెం మే 6:** సుజాతనగర్ మండల కేంద్రంలోని పి ఎం శ్రీ జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉచిత వేసవి శిక్షణ శిబిరం ను సోమవారం ప్రారంభించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏ ఏ పి సి కమిటీ చైర్మన్ చింతలపూడి సుజాత చేతుల మీదుగా శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు కె పూర్ణమ్మ మాట్లాడుతూవిద్యార్థులు ఉచిత వేసవి శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వేసవి శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె అన్నారు ఈ సందర్భంగా సుజాత నగర్ పరిసర ప్రాంతాల బాలికలు బాలురూ బాల బాలికలు15 రోజుల పాటూ కొనసాగే వేసవి శిక్షణ శిబిరంలో పాల్గొని విద్యార్థులు 8 సంవత్సరాల పిల్లలు నుండి 14 సంవత్సరాల విద్యార్థిని విద్యార్థులకు చదువుతో పాటూ డ్రాయింగ్, క్రాఫ్ట్, కరాటే, డ్యాన్స్, వివిధ రకాల ఆటల పోటీలు, తదితర అంశాలపై శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. క్యాంపుకు హాజరయ్యే విద్యార్థులకు అల్పహారం, పెన్నులు, నోట్ బుక్కులు, అందిస్తామన్నారు ఉపాధ్యాయులు అలాగే తల్లితండ్రులు తమ పరిధిలో ఉంటున్న విద్యార్థులు శిక్షణకు వచ్చేలా కృషి చేయాలని సూచించారు కార్యక్రమంలో ఉపాధ్యాయుడు డి నరసింహారావు స్కూల్ సిబ్బంది యశోద తదితరులు పాల్గొన్నారు.

